కాగితాలకే పరిమితమా!

- మున్సిపాలిటీలో అడ్రస్ లేని హెల్త్‌వింగ్
- మాంసం దుకాణాలు, హోటళ్లలో తనిఖీలు చేపట్టని అధికారులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన హెల్త్ వింగ్ తనిఖీలు తూతూ మంత్రంగా చేపడుతున్నారు. మున్సిపాలిటీలో పారిశ్రామికంగా రోజు రోజుకు జనాభా పెరుగుండంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు గతంలో ప్రతిష్టాత్మకంగా మున్సిపాలిటీలో హెల్త్‌వింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ వింగ్ ఆహార పదార్థాలతో పాటు పరిశుభ్రంగా లేని ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలను చేపట్టడంతో పాటు అపరిశుభ్రంగా ఉన్న షాపులపై చర్యలను తీసుకునేందుకు ఈ హెల్త్ వింగ్‌ను మున్సిపాలిటీ కార్యాలయానికే పరమితమైంది. ఎవరైన మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు వస్తున్నారంటే మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు.

హడావుడి మాత్రమే..

గతంలో మున్సిపాలిటీలో ఒక సూపర్‌వైజర్, ఇద్దరు జవాన్లతో పాటు మరో 10మంది పారిశుద్ధ్య సిబ్బందితో వింగ్‌ను ఏర్పాటు చేశారు. కానీ ఆ వింగ్‌కు మాత్రం తనిఖీలు చేయకుండా వదిలీ వేయడంతో ఆదిలోనే హంసపాదంగా మారింది. ప్రత్యేకంగా ఈ హెల్త్ వింగ్ బేకరిలు, హోటళ్లు, తోపుడు బండ్లతో పాటు చికెన్, మటన్, చేపల మార్కెట్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉంటే ఆ షాపుల నిర్వాహకులకు జరిమానాలు విధించాల్సి ఉంది. కానీ ఆ వింగ్ టీ షాపులు, బేకరీలు, హోటళ్లలోకి వెళ్లి రెండు,


ఓ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఆరబోసిన అన్నం

మూడు నిమిషాల పాటు హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారు. ప్రధానంగా మటన్, చికెన్‌తో పాటు చేపల షాపుల వద్ద గల మురుగు కాలువలలో వేస్టేజీ మొత్తం వేయడంతో ఈగలు, దోమలు గబ్బురు మంటున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ఒక వైపు దుర్వాసన వెదజల్లుతుండగా మరో వైపు మున్సిపల్ హెల్త్ వింగ్ కమిటీ మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహస్తుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

అధికారులు ధ్రువీకరిస్తేనే..

మేకలు, గొర్రెలను పశుసంవర్ధకశాఖ అధికారులు ఆరోగ్యంగా ఉందని ధ్రువీకరణ చేస్తేనే గొర్రెలు, మేకలను కోయాల్సి ఉంది. కానీ గొర్రెలు, మేకలు ఆరోగ్యం ఉంటున్నాయా..లేదా.. అనేది కూడా మున్సిపల్ శాఖ వారికి ఎవరికీ తెలియడం లేదు. అదే విధంగా చికెన్‌తో పాటు చేపలు కూడా ఆరోగ్యంగా ఉంటేనే కొయాల్సి ఉంది. అప్పుడప్పుడు ఈ హెల్త్ వింగ్ మాత్రం వివిధ షాపుల వద్దకు వచ్చామా..వెళ్లామా.. అనే విధంగా వ్యవహరిస్తున్నారు. దీనికి తోడుగా ప్రతి రోజు హోటళ్లు, బేకరీలు, మార్కెట్లోలలో పరిశుభ్రంగా ఉంటున్నాయా లేదా? పరిశీలించాలి కానీ హెల్త్‌వింగ్‌లోని కొంత మంది మేము మీ బేకరీలు, హోటళ్ల వద్దకు దాడులను చేసేందుకు వస్తున్నామని ముందస్తుగానే సమాచారం అందించడంతో అధికారులు షాపుల వద్దకు వచ్చి తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి కొంత సేపు హడావుడి చేసిన తరువాత వెళ్లిపోతున్నారు. వీటికి తోడు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో భోజనం, న్యూడిల్స్‌లపై దోమల తెరలు కూడా సరిగా లేకపోవడంతో విపరీతమైన ఈగలు, దోమలు పడుతున్నప్పటికీ ఆ సెంటర్లలో మున్సిపల్ హెల్త్ వింగ్ తనిఖీలు కూడా లేకుండా పోయాయి. ప్రజల ఆరోగ్యంపై మాత్రం ఎవరు కూడా పట్టించుకోవడం లేదనే ప్రచారం సాగుతుతంది.

హెల్త్ వింగ్‌ను పటిష్ట పరుస్తాం



పట్టణంలో ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకొని హెల్త్ వింగ్‌ను పటిష్ఠ పరిచేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటాం. మున్సిపాలిటీకి కేవలం హెల్త్ అసిస్టెంట్ పోస్టు మాత్రమే ఉంది. గతంలో హెల్త్ వింగ్ ఉన్నప్పటికీ సరిగా పని చేయలేదు. అందువల్ల హెల్త్ వింగ్‌ను ప్రక్షాళన చేయడంతో పాటు ఆ వింగ్‌లో కౌన్సిలర్లను తీసుకునేందుకు పాలక మండలిలో చర్చిస్తాం.

– పూర్ణచందర్ మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

పరిజ్ఞానాన్ని పెంచే డైరీ ముద్రించడం అభినందనీయం

మిర్యాలగూడ టౌన్ : చట్టంలోని అనేక విషయాలు తెలిసే విధంగా దళితులకు సంబంధించిన చట్టాలు, జీఓలు పరిజ్ఞానం పెంచే విధంగా కేవీపీఎస్ నూతన డైరీని ముద్రించడం అభినందనీయం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కేవీపీఎస్) ఆధ్వర్యంలో ముంద్రించిన నూతన డైరీని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరశురాములు మాట్లాడుతూ దళితులకు రెండెకరాల శ్మశాన వాటిక కోసం పోరాటం చేసిన జీఓ 1235 సాధించిందన్నారు. దళితుల సమస్యలపై అనేక రకాల పోరాటాలను చేసిన ఘనత కూడా కేవీపీఎస్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొడిరెక్క మల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడిరెక్క రాధిక, జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య, బొల్లంపల్లి రవి, బొంగరాల ఎల్లయ్య, కవి రావిరాల అంజయ్య, షెడ్యూల్ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాద్గుల శ్రీనివాస్, బాబురావు, సినియర్ జర్నలిస్టు ఖాజాహమీదుద్దీన్, మంద సైదులు, నాగాచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.


డైరీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కనీస వేతనం అమలు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేశ్

మిర్యాలగూడ అర్బన్ : రైస్‌మిల్ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని కోరారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, నరసింహా, శ్రీనివాస్, బాబురావు, సైదులు, లతీఫ్, హనుమంతరావు, సత్యనారయణ, వెంకటేశ్, రాజు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మండలాధ్యక్షుడిగా బద్దెల శ్రీనువాసులు



డిండి : అఖిల భారత యాదవ మహాసభ మండలాధ్యక్షుడిగా మండల పరిధిలోని గోనబోయనపల్లి గ్రామానికి చెందిన బద్దెల శ్రీనువాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని వీఏఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల అఖిల భారత యాదవ మహాసభ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్.గోవర్దన్ యాదవ్, జిల్లా ప్రధానకార్యదర్శి ముచ్చర్ల ఏడు కొండలు సమక్షంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా కృష్ణయ్య, వెంకటయ్య, కార్యానిర్వాహక అధ్యక్షుడిగా సీమర్ల అశోక్, ఉపాధ్యక్షులుగా చాట్ల గెల్వలయ్య, గోరెంట్ల సైదులు ప్రధానకార్యదర్శిగా జక్కుల ఆంజనేయులు కోశాధికారిగా గొడుగు రాజు, కార్యదర్శులుగా దూదిమెట్ల శ్యామలయ్య బాతుక మహేష్ సహాయ కార్యదర్శులుగా ఆంజనేయులు,లింగమయ్య, సత్యనారాయణ, జి.శ్రీను, ఎస్.శ్రీనును ఎన్నుకున్నారు.

సీఐకి సన్మానం


సీఐని సన్మానిస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి సీఐగా బాధ్యతలు స్వీకరించిన ధనుంజయ్‌ను ఆదివారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. సీఐను కలిసిన వారిలో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కోట్ల జగదీశ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు ఖైసర్‌ఖాన్, మాజి సర్పంచ్ ముత్యాలు, సహకార సంఘం డైరెక్టర్ నాయిని ప్రభాకర్‌రెడ్డి, పెద్దిశెట్ట సుధాకర్, అందుగుల లింగయ్య తదితరులున్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

నిడమనూరు : మండల కేంద్రానికి చెందిన నేలపట్ల ఏడుకొండలు వైద్యఖర్చుల కోసం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం, లిటిల్ సోల్జర్స్ రూ.2లక్షలను ఆర్థిక సాయంగా ఆదివారం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన నేలపట్ల ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. నిడమనూరు నాయీ బ్రాహ్మణ సేవా సంఘంతో పాటు బంధు, మిత్రుల వద్ద, లిటిల్ సోల్జర్స్ సేకరించిన రూ.2లక్షలు విరాళాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కా ర్యక్రమంలో నిడమనూరు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వెంపటి పుల్లయ్య, కార్యదర్శి వెంపటి అంజయ్య, శ్రీను, సభ్యులు ప్రతాప్, సతీష్, లక్ష్మమ్మయ్య, వెంకటేశ్వర్లు, శంకర్, శేఖర్, కోటేశ్వర్లు,లక్ష్మన్, కృష్ణ నరసింహ ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2003–2004 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ స్నేహితురాలైన తోటి పూర్వ విద్యార్థినికి అండగా నిలిచారు. ఇటీవల అనారోగ్యంతో భర్తను కోల్పోయిన మండలంలోని లక్ష్మీదేవిగూడెంకు చెందిన అంతటి మంజులకు ఆదివారం ఆమె స్నేహితులంతా కలిసి సమకూర్చిన రూ.25000ల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రేణుక, మంజుల, అలివేలు, అనిల్‌కుమార్, వెంకన్న, కృష్ణ, శంకర్, వెంకటేశ్వర్లు సాయి రెడ్డి, రవి పాల్గొన్నారు.

గుణాలను జయించడానికి ఆత్మజ్ఞానమే కారణం

పెద్దవూర : యోగులు గుణాలను జయించడానికి కారణం ఆత్మజ్ఞానమే అని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి నల్లగొండ కమిటీ అధ్యక్షుడు పగిడిమర్రి వెంకటేశం అన్నారు. ఆదివారం మండలంలోని ఈదుల గూడెం గ్రామంలో త్రైత సిద్ధాంత కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి గ్రామస్తులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రాసిన త్రైత సిద్ధాంత గ్రంథాలను పంపిణీ చేశారు. వేమన పద్యాలలో ఆత్మజ్ఞానమే ఉందని, నీతి వాక్యాలు కావని పేర్కొన్నారు. త్రైత సిద్ధాంతం వాస్తవమైన జ్ఞానం అని తెలియజేసే ఉద్దేశ్యంతో జ్ఞాన ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదులు, పరమేష్, మేకల శ్రీనివాస్, చంద్రమౌళి, చక్రధర్, కమలాకర్, వెంకటమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. సోమవారం నిర్వహించే బీఆర్ఎస్ నియోజకర్గ స్థాయి ఆత్మీయ సమావేశానికి మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డిలు హాజరవుతున్నందున నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, నల్లమోతు సిద్ధార్థ, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మగ్దూంపాషా, బాసాని గిరి, మదార్ బాబా, బంటు శ్రీనివాస్, ఖాజా మోయినొద్దిన్, ఎండి.షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు సన్మానం

మాడుగులపల్లి : మండలంలోని నారాయణపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆవుల అనితవెంకన్నను ఆదివారం గ్రామస్తులతో కలిసి పంచాయతీ కార్యదర్శి శ్రవణ్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి ఆమె తీసుకున్న చొరవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శిరీష, వార్డుసభ్యులు తవిటి సైదులు, గార్లపాటి జాన్‌రెడ్డి, మంజుల, వరలక్ష్మి, జానమ్మ, నాగయ్య, సైదులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


మాజీ సర్పంచ్‌ను సత్కరిస్తున్న కార్యదర్శి

ఉచిత వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం : ప్రజలు ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చలకుర్తి మాజీ ఎమ్మెల్యే దివంగత నేత గుండెబోయిన రాంమూర్తి యాదవ్ తనయుడు గుండెబోయిన నగేష్ యాదవ్ ఆధ్వర్యంలో రివర్ ఆస్పత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యశిబిరంలో డాక్టర్లు బీపీ, షుగర్, థైరాయిడ్ ఇతర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వైద్యశిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్లు, గుండెబోయిన నగేశ్ యాదవ్‌ను ఎంపీటీసీ అంబటి రాము, మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, బిట్టు రవి కుమార్, ఆలంపల్లి జానయ్య, కసిరెడ్డి నరేష్, వెంకన్న, వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి, సంతోష్, బాలకృష్ణ, జయక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మండలంలోని పెద్దదేవుల పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త వెంకన్న తండ్రి సింగం రామయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే స్థానిక నాయకులతో సమాచారం తెలుసుకొని వెంకన్న ఇంటికి వెళ్లి సింగం రామయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కటుంబ సభ్యులను పరామర్శించి భరోస కల్పించారు.

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

పెద్దదేవుల పల్లి గ్రామంలో ఉన్న డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌లో గ్రామంలోని నిరుద్యోగులకు నిబంధనల ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని నిరుద్యోగులకు పరిశ్రమలో ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన ఇరిగి క్రాంతి కుమార్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎనిమిది నెలల కిందట ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారికి కూడా పోస్ట్‌లోకి తీసుకోలేదని గుర్తు చేశారు.


వైద్యశిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గెస్ట్ ఉపాధ్యాయులు

ఎమ్మెల్యేకు అతిథి ఉపాధ్యాయుల వినతి

నాగార్జునసాగర్ : మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయంలో(గెస్ట్) అతిథి ఉపాధ్యాయులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆదివారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డికికి ఆయన నివాసంలో ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తమను సీఆర్టీలుగా తీసుకోవాలని, సెలవులతో పాటు 12నెలలు వేతనం చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో శర్మ, సైదులు, వీరబాబు, అంజయ్య, బుజ్జిబాబు, శ్రావణి, ధనలక్ష్మి, స్వాతి, నూర్జాహన్ తదితరులు పాల్గొన్నారు.

కుల గణనపై విమర్శలు చేయడం తగదు

మిర్యాలగూడ టౌన్ : కుల గణన విదేశీ శక్తుల ఎజెండా అని మాజీ డీజీపీ కె.అరవిందరావు పేర్కొనడం ఆయన మూర్కత్వానికి నిదర్శనం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కులగణన తెరపైకి వచ్చినప్పుడల్లా కొంత మంది బీసీ వ్యతిరేక శక్తులు కులగణనను అడ్డుకునే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ కుల గణనను చేయడం వలన బీసీల సామాజిక స్థితిగతులు వారి ఆర్థిక పరిస్థితులు తెనుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లు పెంచినప్పుడల్లా బీసీల జనాభా లెక్కలు లేనందున రిజర్వేషన్లను కాటేస్తున్నాయన్నారు. ఒక రిటైర్డ్ డీజీపీగా కులగణన అనేది విదేశీ శక్తుల ఎజెండా అనడం విడ్డూరంగా ఉందని, బీసీలకు బహిరంగా క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు.

విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్

హాలియా : విద్యతోనే విద్యార్థులు బంగారు భవిష్యత్ ఏర్పారచుకోవాలని పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శాంతిపాల్‌రెడ్డి అన్నారు. పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల అభ్యాసికుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య అందని ద్రాక్ష కాకుడదని పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధి కోసం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో బోధకులను ఏర్పాటు చేసి మూడేళ్లుగా పేద పిల్లల కోసం రాత్రి బడులు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద పిల్లలకు ఉచిత విద్యను అందించి వారి బంగారు భవిష్యత్‌ను తీర్చిదిద్దడానికి పల్‌రెడ్డి ఫౌండేషన్ ఎంతో కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని పెద్దవూర, నిడమనూరు, తిరుమలగిరి(సాగర్), త్రిపురారం, అనుముల మండలాల్లో నేటి వరకు 90సెంటర్లు ఏర్పాటు చేసి బోధకుల ద్వారా 1918 మంది విద్యార్థుల కు ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్‌రెడ్డి ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్లు యాదగిరిరెడ్డి, పల్‌రెడ్డి నరసింహరెడ్డి, వివిధ మండలాల కోఆర్డినేటర్లు రమేష్ రెడ్డి, అంజి యాదవ్, మేదర్ శేఖర్, షేక్ రిజ్వాన్ బాబా, నరసింహ, సునిత, అభ్యసకులు శ్రీనివాస్, నాగయ్య, సతీష్, మనీషా, అఖిల పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శాంతిపాల్‌రెడ్డి

సాగునీరు విడుదల చేయడం హర్షణీయం

మిర్యాలగూడ : తాగునీటి అవసరాల కోసం సాగర్ ఎడమకాల్వ ద్వారా నీటిని విడుదల చేయడం హర్షణీయమని పీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంవత్సరం కాలంగా వర్షాలు లేక బోర్లుబావుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి చెరువులు ఎండిపోయాయని, దీంతో తాగునీటికి ఇబ్బంది రాకుండా సాగర్ నీటిని విడుదల చేయడం హర్షణీయమన్నారు. తాగునీటి సమస్యలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వివరించి నీటి విడుదలకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో పైడిమర్రి నరసింహారావు, తలకొప్పుల సైదులు, మెరుగు శ్రీనివాస్, ఎస్‌కె.ఇమ్రాన్, విష్ణు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మేజర్లకు సాగునీటి విడుదల


ముదిమాణిక్యం మేజర్ షటర్ ఎత్తుతున్న రైతులు


షటర్ ఎత్తడంతో కాలువలో ప్రవహిస్తున్న నీరు

నిడమనూరు : మండలంలోని ముదిమాణిక్యం, నార్లెగూడ మేజర్లకు ఆదివారం ఉదయం నీటి విడుదల చేశారు. నీటి విడుదలకు ఆదేశాలు రావడంతో రైతులు సంతోషంగా మేజర్ వద్ద కొబ్బరి కాయ కొట్టి షటర్ ఎత్తి నీటి విడుదల చేశారు. మూడు రోజుల కిందట సాగర్ ఎడమ కాల్వ ద్వారా ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ నింపడానికి నీటిని విడుదల చేశారు. ఆయకట్టులో నాట్లు వేసిన వరిపొలాలు ఎండిపోతున్నా, పక్క జిల్లాకు నీటి విడుదల జరుగుతండడాన్ని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ముదిమాణిక్యం మేజర్ వద్ద శనివారం రాత్రి నిడమనూరు, అడవిదేవులపల్లి రైతులు వచ్చి అక్కడ కాపలాగా ఉన్న లస్కర్, ఎన్ఎస్‌పీ అధికారులతో గొడవపడ్డారు. మేజర్ షట్టర్‌ను కొంత మేర ఎత్తగానే ఎన్ఎస్‌పీ వారు అడ్డుకున్నారు. రైతులు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఉన్నతాధికారులతో మాట్లాడుతామని చెప్పడంతో వారంతా మేజర్ వద్ద నుంచి వెళ్లిపోయారు. ఆదివారం ఉదయం ఎన్ఎస్‌పీ అధికారులకు నీటి విడుదల చేయమని ఆదేశాలు రావడంతో మేజర్ షట్టర్లు లేపి కాలువలకు నీటిని విడుదల చేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'గావ్ చలో బస్తీ చలో' ను విజయవంతం చేయాలి

మాడుగలపల్లి : లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతే లక్ష్యంగా బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'గావ్ చలో బస్తీ చలో' అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 5 నుంచి 8వరకు పార్టీ బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులు సాయంత్రం తమ పరిసర గ్రామాల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను, స్వయం సహాయక సంఘాల సభ్యులను, యువతను కలిసి కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను వివరించి రాత్రి అక్కడే బస చేయాలని సూచించారు. బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ పోరెడ్డి సురేందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గడ్డం వెంకట్‌రెడ్డి, నాయకులు ఇటిక్యాల జాన్‌రెడ్డి, భిక్షంనాయక్, సైదులు యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ మండలాధ్యక్షుడు నర్సింహ

ఎమ్మెల్యేను కలిసిన మాలమహానాడు నాయకులు

నాగార్జునసాగర్ : మాల మహానాడు నాయకులు ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిని ఆదివారం వారి నివాసంతో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. బ్యాంకుతో సంబంధం లేకుండా ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టరుగా రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు గగుంటి కోటేశ్వర్ రావు, రాష్ట్రనాయకులు నామలింగయ్య, పట్టణ అధ్యక్షులు బాబురావు, శ్రావణి, విజయ్, రవి, నరేందర్ పాల్గొన్నారు.

స్వామి వారి జ్యోతి ఊరేగింపు

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామంలో గురుస్వామి జెర్రిపోతుల ప్రభంజనస్వామి ఆధ్వర్యంలో 30రోజులపాటు పూజలు చేసిన శ్రీ లక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వామి వారి పటాన్ని, దివ్యజ్యోతిని ఆదివారం గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా పలువురు స్వాములు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో 30రోజులపాటు అమ్మవారికి పూజలు చేసి అమ్మవారి పటాన్ని, జ్యోతిని పల్లకిలో గ్రామ పురవీధుల్లో డీజేలతో ఘనంగా ఊరేగించారు. కార్యక్రమంలో స్వాములు ఎల్లయ్య, ఈట పెద్దసైదులు, రవి, సతీష్, సాయి పాల్గొన్నారు.


జ్యోతిని ఊరేగిస్తున్నస్వాములు

సక్రి కుటుంబానికి న్యాయం చేయాలి

మిర్యాలగూడ : 2020 సంవత్సరంలో పోలీసు దెబ్బలకు అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామానికి చెందిన కెతావత్ సక్రి మృతిచెందిన కుటుంబసభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని బంజారా సంఘం నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని బంజారా సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సక్రి మృతిచెందిన తరువాత ఎస్పీ, కలెక్టర్ ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో కుటుంబం వీధిన పడిందన్నారు. సక్రి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతోపాటు రూ.4లక్షల ఎక్స్‌గ్రేషియా, ఐదెకరాల వ్యవసాయ భూమి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలునాయక్, సిద్దునాక్, మాలోతు దశరధ నాయక్, జనార్దన్‌నాక్, నెహ్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెండ్యాలకు సిద్ధాంతరత్న అవార్డు


పెండ్యాలను సన్మానిస్తున్న ఎంపీ గురుమూర్తి

మిర్యాలగూడ : పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ శతాబ్ది పంచాంగకర్త పెండ్యాల హనుమంతరావుకు తిరుపతి పుణ్యక్షేత్రమైన శ్రీవెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో సీవీ.రామను సంస్థ ఆధ్వర్యంలో సిద్ధాంతరత్న అవార్డుతోపాటు సువర్ణ కంకణాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తితోపాటు ఛాముండేశ్వర మహర్షి సన్మనించడంపై ఆనందంగా ఉందన్నారు. ఆయనకు సన్మానం పట్ల పట్టణవాసులు ఆనందం వ్యక్తం చేశారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా హన్మంతరెడ్డి

పెద్దవూర : యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని చలకుర్తి గ్రామానికి చెందిన సల్ల హన్మంతరెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డిలు ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మేకల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా రమావత్ లాలునాయక్‌లను ఎన్నుకున్నారు. వీరికి సైతం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హన్మంతరెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్, నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు, తుమ్మలపల్లి రంగారెడ్డి, పాండునాయక్, మునినాయక్, సుధాకర్‌రెడ్డి, గిరిబాబు, శశిపాల్ రెడ్డి, దండు బిక్షం, తిరుమల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


హన్మంతరెడ్డికి నియామకపత్రాన్ని అందజేస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి